


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

### మూడు గంటలప్పుడు 7 సంభవాలు

### 7 incidents At 3P.M

యేసు క్రీస్తు పుట్టుక లోకానికి వెలుగునిచ్చింది. ఆయన పుట్టిన దినాన దేవదూతలు పరలోకాన్ని విడిచి యేసయ్యను ఆరాధించుటకు భూమి మీదికి దిగి వచ్చారు. పరలోకపు స్తుతి ఆరాధన భూమిపైన జరిగిన దినమది. అలాగే ఆ దినాన ఆకాశములో నక్షత్రము వెలిసింది. సృష్టికర్త ఈ లోకంలోనికి వచ్చినప్పుడు ఈ సృష్టి పులకించింది.

యేసు క్రీస్తు నీతి సూర్యుడు అస్తమించిన దినాన ఈ లోక సూర్యుడు కూడ అస్తమించాడు. ఆ రోజు సృష్టి తన క్రమమును మార్చుకుంది. యేసు క్రీస్తు కేక వేసి ప్రాణము విడిచినప్పుడు జరిగిన ప్రాముఖ్యమైన సంఘటనలు ఈ అంశములో ధ్యానము చేసుకుందాం.

**1. దేశమందతట చీకటి:**

**మత్తయి సువార్త; 27:45** మధ్యాహ్నము మొదలుకొని మూడు గంటల వరకు ఆ దేశమంతటను చీకటి కమ్మెను.

**2. దేవాలయపు తెర చినుగుట:**

**మత్తయి సువార్త; 27:50,51** యేసు మరల బిగ్గరగా కేక వేసి ప్రాణము విడిచెను. అప్పుడు దేవాలయపు తెర పై నుండి క్రింది వరకు రెండుగా చినిగెను...

**3. భూమి వణుకుట:**

**మత్తయి 27: 51** అప్పుడు దేవాలయపు తెర పై నుండి క్రింది వరకు రెండుగా చినిగెను; తెర; భూమి వణెకెను...

**4. బండలు బ్రద్దలవుట:**

**మత్తయి 27: 51** అప్పుడు దేవాలయపు తెర పై నుండి క్రింది వరకు రెండుగా చినిగెను; తెర; భూమి వణెకెను; బండలు బద్దలాయెను.

**5. సమాధులు తెరవబడుట:**

**మత్తయి 27:52** సమాధులు తెరవబడెను...

**6. పరిశుద్ధుల శరీరములు లేచుట:**

**మత్తయి 27:52** సమాధులు తెరవబడెను; నిద్రించిన అనేక మంది పరిశుద్ధుల శరీరములు లేచెను.

**7. పరిశుద్ధులు పరిశుద్ధ పట్టణములో ప్రవేశము:**

**మత్తయి 27:52** వారు సమాధులలో నుండి బయటకి వచ్చి ఆయన లేచిన తరువాత పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి అనేకులకు అగపడిరి.

**ముగింపు:-**

యేసయ్య ప్రాణము విడిచిన వెంటనే ఆ దేశమంతట చీకటి కమ్మింది. ఆ నీతి సూర్యుని అస్తమయానికి ఈ లోక సూర్యుడు సంఘీ భావం తెలుపుతూ త్వరగా నిష్క్రమించాడు. దేవాలయపు తెర చినిగింది.అతి పరిశుద్ధ స్థలము బహిర్గతము చేయబడింది. బండలు బ్రద్దలయ్యాయి. సమాధులు తెరువబడి మృతులు లేపబడ్డారు, పరిశుద్ధ పట్టణములో ప్రవేశించారు.

యేసయ్య సిలువ శ్రమలను మరణ పునరుత్థానములను ధ్యానిస్తుండగా బండ లాంటి మన హృదయాలు వాక్యము అనే సుత్తె చేత బద్దలు చేయబడితే, మృతమైన మన ఆత్మీయ జీవితం సజీవత్వములోనికి వస్తుంది. అప్పుడు మనము పరలోక పరిశుద్ధ పట్టణములో ప్రవేశించగలము.

**అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికి దయచేయును గాక. ఆమేన్...**